# గడపగడపకూ బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు



బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వృద్ధురాలికి వివరిస్తున్న డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, కౌన్సిలర్

ఎదులాపురం, నవంబర్ 9 : బీఆర్ఎస్ పార్టీ ప్రచారం జోరుగా సాగుతున్నది. గురువారం జిల్లా కేంద్రంలోని 12వ వార్డు న్యూహౌసింగ్ బోర్డు కాలనీలో కౌన్సిలర్ పవన్‌నాయక్‌తో కలిసి బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు విజ్జగిరి నారాయణ ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. ఎన్నికలో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రావుల సోమన్న, వార్డు నాయకులు ఖలీమ్, వంశీ స్వామి, ఆశీర్వాద్, పుండలిక్, శ్రీను, అశోక్, శీల, లక్ష్మి, రాధ పాల్గొన్నారు.

### దస్నాపూర్‌లో ఇంటింటి ప్రచారం

జిల్లా కేంద్రంలోని దస్నాపూర్, దోబికాలనీలో కౌన్సిలర్ భారత్‌కుమార్‌తో కలిసి డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి ఉదయ్, రమేశ్, నాయకులు అనిల్ కాంబ్లే, దివిటి రాజు, కార్తీక్, నరేందర్, దాసరి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీరాంకాలనీలో..

పట్టణంలోని శ్రీరాంకాలనీ, కుమ్మరివాడ, గణేశ్‌నగర్ ,శాంతినగర్‌లో వార్డు ఇన్‌చార్జులు అలాల్ అజయ్, దారవేణి రాము, తిరుపతితో పాటు కౌన్సిలర్ ఆర్ శ్రీలత కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రామెల్లి లక్ష్మణ్, వార్డు అధ్యక్షుడు గాజరి వినోద్, పొచ్చన్న, సునీల్, రమేశ్ పాల్గొన్నారు.

### జోగు రామన్నను గెలిపించాలి

జైనథ్, నవంబర్ 9: శాసనసభ ఎన్నికలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని జైనథ్ ఎంపీపీ మార్సెట్టి గోవర్ధన్ కోరారు. గురువారం మండలంలోని లాబాపూర్‌లో ఇంటింటికీ తిరుగుతూ మ్యానిఫెస్టో గురించి వివరిస్తూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వినోద్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాసం నర్సింగ్‌రావ్, బీఆర్ఎస్ నాయకులు దీపక్ పాటిల్, నాందేవ్ పాల్గొన్నారు.



శ్రీరాంకాలనీలో ప్రచారం చేస్తున్న వార్డు ఇన్‌చార్జి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అలాల్ అజయ్, కౌన్సిలర్ శ్రీలత



12వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు విజ్జగిరి నారాయణ, కౌన్సిలర్ పవన్ నాయక్



జైనథ్ : బాలాపూర్‌లో ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ మార్సెట్టి గోవర్ధన్

# బీఆర్ఎస్‌కు అన్ని వర్గాల మద్దతు

- మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్
- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మున్సిపల్ జోగు ప్రేమేందర్

ఎదులాపురం, నవంబర్ 9 : బీఆర్ఎస్ పార్టీకి అన్ని వర్గాల మద్దతు ఉందని, ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నను గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. గురవారం జిల్లా కేంద్రంలోని పద్మశాలీ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన పార్టీ చేరికల కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. మున్సిపల్ చైర్మన్, బీఆర్ఎస్ యువ నాయకుడు జోగు మహేందర్ సమక్షంలో 700 మంది మహిళలు,యువకులు పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శ్రీరాంకాలనీకి చెందిన బీజేపీ నాయకులు ఊశన్న, ఆజయ్, చరణ్, సాయి, శివకుమార్‌తో పాటు 700 మంది గులాబీ గూటికి చేరారు. జై తెలంగాణ, జై జోగు రామన్న నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో ఎదుర్కొన్న ఇక్కట్లను బీఆర్ఎస్ ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. కాంగ్రెస్ హయాంలో విపరీతమైన కరెంట్ కోతలు ఉండేవని, వేసవి వస్తే తొమ్మిది గంటల కరెంట్ మాత్రమే ఇచ్చేవారని గుర్తు చేశారు. క్రమం తప్పకుండా తాగునీటి సరఫరా ఇవ్వడం కూడా కాంగ్రెస్ హయాంలో సాధ్యం కాలేదని, కాని ప్రస్తుతం ఆ పరిస్థితులు లేవన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక పరిస్థితులపై కనీస అవగాహన లేకుండా ఆ పార్టీ అభ్యర్థి చేసిన వ్యాఖ్యలు సమంజసం కాదన్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్న కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు అలాల్ అజయ్, వార్డు కౌన్సిలర్లు రామెల్లి శ్రీలత లక్ష్మణ్, మిషు కొండ గణేశ్, నాయకులు రాము, తిరుపతి, కొమ్ము కృష్ణ,రాజు ముదిరాజ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## నేడు సత్యపాల్ మహారాజ్ రాక

ఎదులాపురం, నవంబర్ 9 : ఆదిలాబాద్‌లోని కైలాసనగర్ అశోక బుద్ధ విహార్‌లో ఈ నెల 10వ తేదీన నిర్వహించే కార్యక్రమానికి సత్యపాల్ మహారాజ్ రానున్నారని సమత ఫౌండేషన్ గౌరవాధ్యక్షుడు దుర్గం శేఖర్ తెలిపారు. గురువారం ఆదిలాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సత్యపాల్ మహారాజ్ ప్రవచనాలు వినేందుకు ఉమ్మడి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో బుద్ధిష్టులు తరలిరావాలని పిలుపునిచ్చారు. బుద్ధుని జీవిత చరిత్ర, అంబేద్కర్ ఆశయాలను వివరించిన వారికి సన్మానం ఉంటుందని తెలిపారు. సమావేశంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అరుణాచలగిరికి ఆర్టీసీ ప్రత్యేక టూర్ ప్యాకేజీ

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 9 : కార్తీక పౌర్ణమి సందర్భంగా తమిళనాడులోని అరుణాచల గిరికి ప్రత్యేక టూర్ వెళ్లే భక్తులకు ఈ నెల 25 నుంచి సూపర్ లగ్జరీ బస్సు నడుపుతున్నట్లు ఆదిలాబాద్ డిపో మేనేజర్ కల్పన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టూర్ ప్రత్యేక ప్యాకేజీకి ఆదిలాబాద్, గుడిహత్నూర్, ఇచ్చోడ ప్రాంతాల నుంచి రానుపోను వెళ్లే భక్తుకలు రూ.5 వేలు మాత్రమే అన్నారు. ఆసక్తి గల భక్తులు బుకింగ్ కోసం, మరిన్ని వివరాలకు 7382800975, 7382840334 నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 9 : విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆదిలాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సీహెచ్ వీఆర్ఆర్ వరప్రసాద్ అన్నారు. గురువారం లీగల్ సర్వీస్ డేను పురస్కరించుకొని పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులను కల్పించిందన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బోథ్, నవంబర్ 9: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ జడ్జి బీ హుస్సేన్ మాట్లాడుతూ పేదలకు ఉచిత సత్వర న్యాయం పొందాలని ఉద్దేశంలో భాగంగా లీగల్ సర్వీసెస్ పరంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు చేదోడు వాదోడుగా ఉంటూ సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు చట్టాల గురించి అవగాహన కల్పిస్తూ బాలికల, మహిళాల సంరక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ పంద్రం శంకర్, న్యాయవాది కుమ్మరి విజయ్‌కుమార్, దమ్మాపాల్, లీగల్ సర్వీసెస్ స్రవంతి, ప్రధానోపాధ్యాయులు పోశెట్టి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 10న షటిల్ బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 9 : జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో 14, 17 సంవత్సరాల విభాగం బాల బాలికల షటిల్ బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాంతారావ్ తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన క్రీడాకారులు తమ సొంత రాకెట్‌తో ఉదయం 10 గంటలకు పోటీల కన్వీనర్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గౌడ్, నిర్వాహకుడు వినోద్‌కు రిపోర్ట్ చేయాలని సూచించారు.

## కళాశాల స్థాయి పాలిటెక్నిక్ క్రీడాపోటీలు ప్రారంభం

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 9 : ఆదిలాబాద్‌లోని సంజయ్‌గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం నిర్వహించిన కళాశాల స్థాయి కబడ్డీ, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలను ప్రిన్సిపాల్ పీ భరద్వాజ ప్రారంభించారు. ఈ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారు. కార్యక్రమంలో కళాశాల విభాగాల అధిపతులు రాజ్‌కుమార్, క్రాంతికుమార్, సుజయ్, రాజన్న, అనిల్ కుమార్, పరిపాలన అధికారి రాజేశ్, వ్యాయామ అధ్యాపకులు కుమారస్వామి, అధ్యాపకులు శ్రీనివాస్, గజానంద్‌రావ్, రామేశ్వర్ రెడ్డి, సుధాకర్, రవికుమార్, విజయలక్ష్మి, యశశ్రీ, సంగీత, హేమలత, కార్యాలయ సిబ్బంది ప్రవీణ్, రాజన్న, కిశోర్‌కుమార్, శృతి, ఏజాజ్, శ్రీనివాస్, నారాయణ, లక్ష్మి, వెంకటేశ్వర్, జైపాల్, రాజమణి, నరేశ్, రమ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా జిల్లా స్థాయి కబడ్డీ ఎంపిక పోటీలు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ట్రైబల్ స్పోర్ట్స్ ఆఫీసర్ పార్థసారథి

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 9 : ఆదిలాబాద్ రూరల్ మండలం అంకోలి గ్రామంలోని పాఠశాలలో జిల్లా స్థాయి బాలుర కబడ్డీ ఎంపిక పోటీలు ఉత్సాహంగా సాగాయి. 14 సంవత్సరాల బాలుర విభాగంలో గురువారం నిర్వహించిన ఈ పోటీలకు జిల్లా వ్యాప్తంగా 80 మంది క్రీడాకారుల హాజరయ్యారు. దీనికి ట్రైబల్ స్పోర్ట్స్ ఆఫీసర్ పార్థసారథి, పాఠశాల హెచ్ఎం కంటే నర్సయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో కాంతారావ్, స్వామి పాల్గొన్నారు.

## రేఖానాయక్ క్షమాపణ చెప్పాలి

ఇంద్రవెల్లి, నవంబర్ 9 : ఉట్నూర్‌లో బుధవారం జరిగిన కాంగ్రెస్ బహిరంగ సభలో ఎమ్మెల్యే రేఖా నాయక్ సీఎం కేసీఆర్ గురించి అసభ్యకరంగా మాట్లాడడాని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎంపీపీ కనక తుకారాం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌ను విమర్శించే స్థాయి, హక్కు ఎమ్మెల్యే రేఖానాయక్‌కు లేదని అన్నారు. ఓ మహిళ అయి ఉండి సంస్కారహీనంగా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిచో గ్రామాల్లో తిరగనియ్యమని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీపీ పోటే శోభబాయి, వైస్ ఎంపీపీ గోపాల్ సింగ్, పీఏసీఎస్ చైర్మన్ మారుతిపటేల్‌డోంగ్రే, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు అమ్జద్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు జిలానీబేగ్, సర్పంచ్ లఖన్, ఉప సర్పంచ్ గణేశ్, ఎంపీటీసీలు భీంరావ్, ఆశబాయి, రాందాస్, హనుమంత్, సుంకట్‌రావ్, తదితరులు పాల్గొన్నారు.